# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 ఆదివారం23 ఫిబ్రవరి2025

DIGITAL EDITION



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440


## నా జోలికి వస్తే

## నీ చరిత్ర మొత్తం తీస్తా!

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం కేసీఆర్ కొడుక్కి పని పాట ఏమీ లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు ఇవాళ మీడియాతో మాట్లాడారుఎమ్మెల్సీ అభ్యర్థులను నిలబెట్టడానికి బీఆర్ఎస్ పార్టీలో ఎవరూ గతిలేరని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. దానిపై దృష్టి పెట్టకుండా.. నాపై ఏడుస్తారు.. అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కేసులో కేసీఆర్‌ను సీఎం ఎందుకు అరెస్ట్ చేయిస్తలేరని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్, ఈ-ఫార్ములా వన్, బావమరిది ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ కేసుల్లో చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.



## ఏ సీఎం చేయలేని

## సాహసం చేస్తున్నా

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కులగణన చేపట్టామని, పారదర్శకంగా సర్వే నిర్వహించామని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత బీసీ సంఘాలది, పార్టీ బీసీ నేతలది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ బీసీ సంఘాల నాయకులు, పార్టీ బీసీ నేతలు, కార్పొరేషన్ల చైర్మన్లతో ప్రజాభవన్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. సర్వే తప్పు తప్పంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారని, ఎక్కడ తప్పుందో చెప్పాలని అన్నారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిచి నాలుగు కేటగిరీలుగా చూపారని, తాము ఐదు కేటగిరీలుగా ఇచ్చామని, ముస్లింలను తాము ప్రత్యేకంగా జాబితాలో చేర్చలేదని, వాళ్లు ఎప్పటి నుంచో ఉన్నారని సీఎం క్లారిటీ ఇచ్చారు. బీసీ నేతలు కులగణనపై అవగాహన చేసుకోవాలని అన్నారు. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని చెప్పారు. బీసీలు నిలదీస్తే.. తమ పదవులు పోతాయని బీజేపీ, బీఆర్ఎస్‌లో రెండు వర్గాల వారు కుట్ర చేస్తున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి కొస్తే కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారని, బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, తమ నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టేందుకే కులగణన చేపట్టామని సీఎం అన్నారు.



## అసెంబ్లీకి వైఎస్ జగన్

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని ఆయన నిర్ణయించుకున్నారు. జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడంపై వైసీపీ కీలక అప్డేట్ ఇచ్చింది.బడ్జెట్ సమావేశాలకు పార్టీ అధినేత జగన్‌తో పాటు, ఎమ్మెల్యేలు సైతం హాజరుకానున్నట్టు ఆ పార్టీ ప్రకటించింది.అధికారం కోల్పోయిన తర్వాత జగన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కేవలం శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేసేందుకు మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. అనంతరం జరిగిన అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ పూర్తి దూరంగా ఉంది.తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని.. సాధారణ ఎమ్మెల్యేగానే తనకు సమయం కేటాయిస్తే అసెంబ్లీలో గళం వినిపించలేమని జగన్ పేర్కొంటూ వస్తున్నారు.ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీ సమావేశాలకు వెళ్తామని జగన్ పలు సందర్భాల్లో చెప్పడం జరిగింది.అయితే కూటమి ప్రభుత్వం తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టనుండటంతో జగన్ తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలోనే జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని భావిస్తున్నారు.



## ఆంధ్రప్రదేశ్‌కు టెస్లా కార్ల కంపెనీ




ప్రజా గొంతుక డెస్క్ అంతర్జాతీయం ఈవీ దిగ్గజం టెస్లా సంస్థ భారత్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైందన్న వార్తల నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాలు లాబియింగ్ ప్రారంభించాయి.సమయంలోనే ఏపీ సీఎం చంద్రబాబు టెస్లాను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.గతంలో ఏపీ సీఎం గా పని చేసినప్పుడు రాష్ట్రానికి కియా పరిశ్రమను తీసుకువచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు సైతం అలాగే బ్రాండెడ్ సంస్థల్ని ఆకర్షించాలని ప్రయత్నిస్తున్నారు. దేశీయ మార్కెట్ సామర్థ్యం భారీగా ఉండడంతో పాటు ఇక్కడి నుంచి ఇతర సమీప దేశాలకు కార్లను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తున్న టెస్లా.. దేశంలో భారీ పరిశ్రమను నెలకొల్పే అవకాశం ఉంది. దీంతో.. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధీ పెరిగేందుకు అవకాశం ఉంది. ఈ కారణంగానే చాలా రాష్ట్రాలు పోటీలు ముందున్నట్లు తెలుస్తోంది.ఏపీలోని కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. యువత, ఉపాధీ అవకాశాల్ని మెరుగుపరుస్తామని మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు. అందుకు తగ్గట్టే..

## 3 వేల కోట్లతో స్వయం ఉపాధి పథకాలు

## ఎస్సీ, ఎస్టీలకుస్వయంఉపాధి పథకాలు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను అమలు చేస్తోంది. ఇప్పటికే రైతుల కోసం రైతు భరోసా, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించింది.త్వరలోనే చేనేత కార్మికులకు రుణ మాఫీ చేసే ప్రణాళికను సిద్ధం చేసింది. తాజా నిర్ణయంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు స్వయం ఉపాధి పథకాలను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు.రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి, వారి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు రూ.3 వేల కోట్లతో కొత్త పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకాలను వచ్చే రెండు నెలల్లో అమలు చేయాలని సంబంధిత శాఖలకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. పథకాల అమలు కోసం అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



## భాషతో ఆటలాడొద్దు

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాల్లోకి తన ప్రవేశం ఆలస్యమైందని, అందుకే ఓటమిపాలయ్యానని మక్కల్ నీది మయ్యంఅధ్యక్షుడు కమల్ హాసన్ పార్టీ మీటింగ్‌లో పేర్కొన్నారు.కమల్ మాట్లాడుతూ.. భాష విషయంలో తమిళులు ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. భాషను రక్షించుకోవడంలో వారి పోరాటాన్ని ఉద్ఘాటించారు. "భాష కోసం తమిళులు ప్రాణాలు కోల్పోయారు. భాషతో ఆటలాడొద్దు. తమిళులతో పాటు వారి చిన్నారులకు సైతం తమ మాతృ భాష ఎంత అవసరమో తెలుసు.



# చంద్రబాబును విమర్శించే స్థాయి మీది కాదు

బడుగు లక్ష్మయ్య మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలుగుదేశం పార్టీ 1982లో హైదరాబాద్ నడిబొడ్డున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిత్యత్వంలో ఏర్పడినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు 9 నెలలలోనే తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ఘనత ఎన్టీఆర్ దని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 15 సంవత్సరాలు ప్రభుత్వ నడిపిన తెలుగుదేశం పార్టీ,మీరు చంద్రబాబును తన్నీ తరిమేశామని వాఖ్యానాలు చేశారు. చంద్రబాబు ను విమర్శించే స్థాయి మీది కాదు గుర్తుంచుకోండని అన్నారు .చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నాయకుడు ప్రపంచ దేశాలలో మంచి పేరు గల నాయకుడు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉన్నారు,నాయకులు ఉన్నారు. జరిగిన శాసనసభ ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా మీలో మార్పు రాలేదని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించినారు. తెలుగుదేశం పార్టీ మహావృక్షం మీరు గాని ఇతరుల పార్టీల వారు గాని ఒక్క వేరు కూడా పీకలేరు పీకిన కొద్ది మరలా మొలకెత్తుతాయని గుర్తుంచుకోండి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సత్తాను చాటుతామని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్న సంగతి మీకు తెలియదా తెలుగుదేశం పార్టీని గానీ కార్యకర్తలు గాని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు ఈ సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులు ఎండి షరీఫ్ గంట అంజయ్య ముకుదాల పార్వతమ్మ దోమల వెంకన్న ఉప్పాల యాదయ్య అవ్వార్ సుబ్బారావు శ్రీపతి రామ్ రెడ్డి గడ్డం కృష్ణయ్య ఎండి పాషా వీరమల్ల అశోక్ బొడ్డుపల్లి సత్తయ్య పందుల రాములు గోస్కొండ వెంకటేశం పలను వేణుగోపాల్ రెడ్డి వర్గాల వెంకటేష్ గౌడ్ నల్ల పర్వతాలు యాదవ్ సుంకర జంగయ్య గౌడ్ మారుగోని అశోక్గౌడ్ యాట వెంకటేశం ముత్యాల పాపిరెడ్డి తారక కోటేష్ చిలువేరు రాజు గోవిందా చారి పాశం రఘుపతి తేజ తదితరులు పాల్గొన్నారు



## ముందస్తుగా రంజాన్ పండగ

### పురస్కరించుకొని ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి

**22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ కొండా వీరాభిమాని సయ్యద్ వసీమ్**

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):కొండా దంపతుల ఆదేశాల మేరకు రంజాన్ పండుగ ఉపవాసాలు ఉన్నందున ముందస్తుగా ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఎల్ బి నగర్ మెయిన్ రోడ్ నుండి మండిబజార్ వెళ్లే దారిలో డివైడర్ ఉన్నందున డివైడర్ ను తొలగించే పాయింంట్ ను ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కీ చూపెడుతున్న కొండా వీరాభిమాని సయ్యద్ వసీమ్ మరియు 25వ డివిజన్ మాజీ అధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్.పోలీసు వారు కూడా సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## మొక్కజొన్ననీటి ఎద్దడిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి



ఇరుగు పుల్లారావుబోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో గల మొక్కజొన్న నీటి ఎద్దడిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న ఆత్మ కమిటీ మధిర నియోజకవర్గ డైరెక్టర్ కందుల పాపారావు ఏఈఓ బంధం రజిత నిన్న రాత్రి నుండి సాగర్ నీళ్లు రెవెన్యూలోకి రావడం జరిగింది మరొక రెండు రోజులు మాత్రమే నీళ్లు వస్తాయని అధికారులు తెలుపుతున్నారు కానీ రెండు రోజులు నీళ్లు వస్తే పంట పొలాలు అన్ని తడవవు కాబట్టి మరొక రెండు మూడు రోజులు నీళ్లు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు తెలియజేశారు దీనిపైన ఆత్మ కమిటీ డైరెక్టర్ ఏఈఓ గారు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు గారికి వాస్తవిక పరిస్థితిని వివరించడం జరిగింది దీనిపైన చైర్మన్ గారు ఎన్ఎస్పి అగ్రికల్చర్ అధికారులతో మాట్లాడి మరొక రెండు మూడు రోజుల నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నీళ్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు మంద వెంకటేశ్వర్లు బుంగ నరేష్ అల్లిక కబ్బయ్య దర్శ రామారావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి నూతన కమిటీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు.

తేదీ 22.2. 2025. బూర్గంపాడు మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడిలో పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే సాయి వెంకటేశ్వర్లు గారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి కమిటీ సభ్యులకు గుడిలో ప్రమాణ స్వీకారం చేపించి కమిటీ సభ్యులుగా ఎన్నికైన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి చైర్మన్ బాదం నాగిరెడ్డి గారిని సెక్రటరీ చింతా వెంకటరెడ్డి నాగిరెడ్డి గారిని ట్రెజరర్ పాశం నాగిరెడ్డి గారిని పూజారి రవి శర్మ గారిని కార్యవర్గ సభ్యులుగా అభినందించిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు..



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుడు కలకొట్ల యాకుబ్**

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కలకొట్ల యాకుబ్ కార్యకర్తలకు సూచించారు.వరంగల్ తూర్పు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు పార్టీ పటిష్టతకు ప్రతీ యూత్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి బాటలు వేయాలని తెలిపారు.యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సత్తా చాటాలి

**జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల బాబురావు**

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):రానున్న స్థానిక ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కా ర్యకర్తలు చురుగ్గా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల బాబురావు కోరారు.ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారం లేకపోయినా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎలాంటి మనోవేదనకు గురికాకుండా కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కష్టపడి పని చేశారని,అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో నే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని గడపగడపకు చేరవేసేందుకు తమ సాయశక్తుల కృషి చేశారని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలు తమకు కీలకమని గ్రామస్థాయిలో పార్టీ బలానికి ప్రధానమని ఆయన అన్నారు.స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త నాయకులు శ్రమించాలని కోరారు.



## పోలీస్ కుటుంబ సభ్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ట్రైనీ ఐపీఎస్ రిత్విక్‌సాయి..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసు కుటుంబ సభ్యులందరూ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి కోరారు. శనివారం మధిర సీఐ కార్యాలయంలో ఖమ్మం కు చెందిన శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచితంగా ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యం విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మధిర సీఐ మధు సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు బోనకల్ ఎస్సై మధుబాబు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా గొంతుక న్యూస్ రిపోర్ట్ నక్కల శ్రీనివాసరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల బయ్యారం చెక్పోస్ట్ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు స్థానిక పోలీస్,రెవిన్యూ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న పోలీసు, రెవెన్యూ సిబ్బంది.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 22,కొండమల్లేపల్లి



గుడిపల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో అంగరంగ వైభోగంగా నిర్వహించిన పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.అనంతరం ఎమ్మెల్యే గారిని ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి,శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించడం జరిగింది.ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి నిరుపేదలకు అండగా నిలుస్తాం అన్నారు.మా ప్రజా ప్రభుత్వ ప్రయత్నానికి ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మణిపాల్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి,యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల ఏడుకొండల్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీపీలు తెర సత్యం రెడ్డి, పాలింక,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు,మాజి ఎంపీటీసీ నారాయణ నాయక్,యువ నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాస్ రావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం. సీతంపేట గ్రామం10రోజుల క్రితం (సీతంపేట గ్రామనికి )చెందిన పూస వెంకటేష్ ఇల్లు కాలిపోవడం జరిగింది, అది తెలుసుకున్న వెంకటేష్, తో చదువుకున్న 2007,10%వ్ర% క్లాస్ బ్యాచ్ ఈ రోజు పూస వెంకటేష్ కుటుంబానికి 10వేల రూపాయల నగదు,25కేజీ రైస్, పండ్లు, అందించడం జరిగింది..

# పాఠశాలకు భోజనం ప్లేట్లు వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండల పరిధిలోని నక్కలగరువు ప్రాథమిక పాఠశాలకు సంధ్య మోటార్స్ అధినేత లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం మధ్యాహ్న భోజన ప్లేట్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్లను వితరణ చేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు యరదేశి మల్లికార్జున్ మాట్లాడుతూ ప్లేట్లు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులను గమనించి సంధ్యా మోటార్స్ వారి ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండపినేని లక్ష్మీనారాయణ హెల్త్ డిపార్ట్మెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున రావు ఉపాధ్యాయులు వి వి కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

ప్రజా గొంతుక 22ఫిబ్రవరి 2025



శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని శుక్రవారం నాడు ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ, టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో మిర్చి పంటను సాగుచేసిన రైతు ఏరం లక్ష్మి రెడ్డి గారిని అభినందించిన పినపాక ఎమ్మెల్యే శ్రీపాద వెంకటేశ్వర్లు గారు

ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాసరావు.తేదీ 22.2. 2025. బూర్గంపాడు మండలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రైతు ఎర్రం లక్ష్మి రెడ్డి గారు సేంద్రీయ పద్ధతిలో మిర్చి సాగు చేసి విషపూరిత మందులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో మిర్చి పంటలు పండించారు ఈరోజు బూర్గంపాడు మండల పర్యటనలు భాగంగా పెనుబాక ఎమ్మెల్యే శ్రీ పాయం గారు మిర్చి పంటను పరిశీలించి సేంద్రియ పద్ధతిలో ఎటువంటి మందులు వాడకుండా ఏమి లు రైతు లక్ష్మి రెడ్డి గారి ని అభినందించిన పినపాకనియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి మరియు మండల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లాలో పట్టభద్రుల. మరియు టీచర్స్ ఓట్ల గల్లంతు లిస్ట్ పేరు లేదు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జరిగిన ఎన్నికల్లో. పేరు ఉంటది ఇప్పుడు ఉండదా.

ఇదేమి అన్యాయం అధికారులు మా ఓటు హక్కు ఎక్కడ. పూర్తి లిస్ట్ రావాలి కొత్త పాత లిస్ట్ పట్టభద్రుల ఆవేదన.
.తప్పుడు ఫిర్యాదుతో ప్రైవేట్ అధ్యాపకుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తొలగింపు...తుది జాబితాలో ఉన్నవారి ఓట్లను యధావిధిగా ఉంచాలి...
తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు..ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి.




మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల తుది జాబితాలో ఉన్న ప్రైవేటు కళాశాలల అధ్యాపకులు ఉపాధ్యాయుల పేర్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ బాలు విలేకరుల సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘం తప్పుడు ఫిర్యాదును కరీంనగర్ ఎలక్ట్రోలర్ అధికారికి ఉద్దేశపూర్వకంగానే ఫిర్యాదు చేయడం జరిగిందని దీనివలన 350 మంది గా తుది జాబితాలో ఉన్న టీచర్ ఎమ్మెల్సీ ఓటు కలిగిన ఉపాధ్యాయులు,అధ్యాపకులు అమూల్యమైన ఓటు హక్కును కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా అధ్యాపకులు ఉపాధ్యాయులు ఓటు హక్కును కోల్పోయారని,తప్పుడు ఫిర్యాదు చేసిన వారిపై విచారణ చేపట్టాలని,ఓటు కలిగిన వారికి కనీసమైన సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా తొలగించడం సరికాదని దీనిపైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# జయముఖి లో ముగిసిన ఫుల్ -స్టాక్ డెవలప్మెంట్ వర్క్షాప్ ":

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 22 ఫిబ్రవరి 2025.



చెన్నారావుపేట మండలంలో గల స్థానిక జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో తేదీ. 22-02-2025 ( శనివారం ) రోజున టాస్క్ అద్వర్యం లో 12 రోజులు గా జరిగిన ఫుల్ -స్టాక్ డెవలప్మెంట్ వర్క్షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్షాప్లో మొత్తం 180 మంది విద్యార్థులు పాల్గొని, వెబ్ డెవలప్మెంట్, ఫ్రంట్-ఎండ్ మరియు బ్యాక్-ఎండ్ టెక్నాలజీలపై విస్తృత అవగాహన నిపుణులుఆధ్వర్యంలో క్లుప్తంగా నేర్చుకున్నారని, ఈ వర్క్షాప్లో ఈవై నెక్స్ట్ జెన్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రాం లో భాగంగా ఏడునేట్ సంస్థ యొక్క అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లు, సాంకేతిక నిపుణులు గైడెన్స్ ఇచ్చి, అన్ని ఆవశ్యకమైన పాఠ్యాంశాలను లోతుగా వివరించారు. హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్, జావా స్క్రిప్ట్ , రియాక్ట్ , నోడే., జెఎస్ మంగో డిబి, మరియు ఏ పి ఐ డెవలప్మెంట్ వంటి అత్యవసరమైన టెక్నాలజీలను ఈ శిక్షణలో భాగంగా నేర్చుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి గారు తెలిజేశారు.ఈ కార్యక్రమం లో భాగస్వామ్యాలుగా (ఈవై నెక్స్ట్ జెన్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రాం అండ్ ఏడునేట్ సంస్థ) పాల్గొన్నారు. వాటి సహకారంతో, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా యువతికి అనేక అవకాశాలు సృష్టించబడతాయని, ఈ వర్క్షాప్ నిర్వహించినందుకు తాము గర్వపడుతున్నామని మరియు భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని వర్క్షాపులను నిర్వహించాలని ఈవై నెక్స్ట్ జెన్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రాం అండ్ ఏడునేట్ సంస్థ ఇన్స్ట్రక్టర్లు శ్రీ అజయ్ రెడ్డి,శివ వెళుదుర్తి తెలిపారు.ఈ వర్క్షాప్, వాణిజ్య, సాంకేతిక, మరియు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రేరణకు ఇది విద్యార్థులుకు అత్యధిక భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను అందించే వేదికగా మారిందని కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల యాజమాన్యం శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి గారు,కళాశాల ప్రిన్సిపాల్ వి .జానకి గారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి .శ్రీనివాసరావు , సి యస్ ఈ హెడ్ డాక్టర్ జోసెమేరీ, డాటాసైన్స్ హెడ్ డాక్టర్ గౌతమి, సి యస్ ఎమ్ ప్రొఫెసర్ వరుణ్, ఈ సి ఈ హెడ్ డాక్టర్ సంధ్యారాణి,డాక్టర్ జవహర్, ప్రొఫెసర్ రామకృష్ణ రెడ్డి,పున్నం చందర్, , %జూశీ% శ్రీ రామ్ ,కళ్యాణ్ సార్,సంధ్య, సంతోష్,కళాశాల వివిధ విభాగాలఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ప్రజాగొంతుక (పాపన్నపేట,ఫిబ్రవరి 22)

పాపన్నపేట మండలంలో మల్లంపేట,కందిపల్లి,మిన్పూర్ తదితర గ్రామాలలో భాజపా నాయకులు శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు.భాజపా బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య,పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ని గెలిపించాని ఓటర్లను కోరారు.నాయకులు వడ్ల సంతోష్ చారీ,సుధాకర్,ఇమ్మానియేల్, భాగేష్,శ్రవణ్ తదితరులు ఉన్నారు.



# రంజాన్ ఉపవాస దీక్షలకు ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాను

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి




రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పరంగా చేపట్టే సౌకర్యాలను ముందస్తు ఏర్పాట్లతో సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎస్పీ తో కలిసి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ప్రారంభం సందర్భంగా త్రాగునీరు, శానిటేషన్, నిరంతర విద్యుత్ సరఫరా, వీధి లైట్లు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, త్రాగు నీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. ప్రతీ సంవత్సరం చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. నమాజ్ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కి సూచించారు. రంజాన్ పండగ నేపథ్యంలో అదనంగా అవసరాల మేరకు పాల సరఫరాల అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వంటగ్యాస్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కెర అదనపు కోటా సరఫరా చేయాలని పౌర సరఫరాల అధికారులకు తెలిపారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలోని మసీదుల వద్ద శాంతి భద్రతలను పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందనీ తెలిపారు. పండుగ నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. సుహృత్ భావంతో పండుగను నిర్వహించుకోవాలని తెలిపారు. మత పెద్దలు మాట్లాడుతూ, తెల్లవారు జామున ప్రార్థన సమయానికి ముందే నీటి సరఫరా చేయాలనీ కోరారు. మసీదుల వద్ద షేడ్ నెట్ లను, వీడిలైట్ లను ఏర్పాటుచేయాలని కోరారు. పండుగ సామానులు కొనుగోలుకు రాత్రి వేళల్లో దుకాణాలు ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పి చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దేవేందర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వల్పంగా దిగివస్తున్న బంగారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు వరసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. నూతనంగా ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన నిర్ణయాలతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లోకి వెళ్తున్నాయి. దీంతో ఇన్వెస్టర్లు అంతా బంగారం వైపు మ్మొగ్గు చూపుతున్నారు. దాన్ని సురక్షితమైన పెట్టుబడిగా నమ్మడంతో కొనుగోలు చేసేందుకు క్యూ కడుతున్నారు.ఈ నేపథ్యంలోనే పసిడికి భారీగా డిమాండ్ పెరుగుతోంది. కాగా, ఇవాళ (22-02-2025)న గోల్డ్ ధర స్వల్పంగా తగ్గింది.దేశ రాజధాని ఢిల్లీలో ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.78,760 కాగా, 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.85,920గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.79,026 ఉండగా.. 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ.86,210గా ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ, విశాఖపట్నంలోనూ హైదరాబాద్ రేట్లే కొనసాగుతున్నాయి.మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుముఖం పడుతున్నాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,280 గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కేజీ వెండి ధర రూ.96,600 పలుకుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి రూ.96,440 వద్ద కొనసాగుతోంది.

ముంబై- రూ.78,898, రూ.86,070
పుణె- రూ.78,898, రూ.86,070
జైపూర్- రూ.78,888, రూ.86,060
పట్నా- రూ.78,852, రూ.86,020
చెన్నై- రూ.79,127, రూ.86,320
బెంగళూరు- రూ.78,962,రూ.86,140
కోల్‌కతా- రూ.78,788,రూ.85,950
భోపాల్- రూ.78,980,రూ.86,160
భువనేశ్వర్- రూ.78,916,రూ.86,090
తిరువనంతపురం-రూ.79,136, రూ.86,330

# 56వ హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ .

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 22,కొండమల్లేపల్లి





దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలచింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామం లో ఉన్న హజ్రత్ అబ్బాస్ దర్గా షరిప్ ఉరుసు ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ శనివారం నాడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ ఉర్సులో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పాల్గొన్నారు ఇది ఎంతో ప్రాముఖ్యత గల దర్గా అని అన్నారు మతసామ రస్యానికి ప్రాతిక హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ అని తెలిపారు కమిటీ సభ్యులు ఘనంగా బీల్యా నాయక్ ను సన్మానించారు తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈసందర్భంగా బీల్యా నాయక్ మాట్లాడుతూ ఈ ఉర్సు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ దర్గా ఎంతో ప్రాముఖ్యత తో కుడుకున్నది అని ఆ హల్లా ఆశీస్సులు అందరి పై ఉండాలని కొరుకుంటున్నానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటి చైర్మన్ కే.వి రమేష్,చాంద్ పాషా,సయ్యద్ పాష,యుసుప్ పాష, షరిప్,అబి , జైపాల్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి 25116 /- రూపాయల విరాళం ఇచ్చిన చిన్నారి నడ్డి స్ఫూర్తి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: ఫిబ్రవరి: 22



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం,హాలియా మున్సిపాలిటీలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణం అంగరంగ వైభంగా జరిగింది,శనివారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవా కార్యక్రమాలు జరుగుతున్నాయి,నడ్డి బాలరాజు యాదవ్ ,అంజలి దంపతుల కూతురు స్ఫూర్తి జన్మదినం సంధర్భంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి 25,116 రూపాయల విరాళాన్ని రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, అధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్ లకు అందజేశారు, ఆ కుటుంబ సభ్యులకు అంజనేయ స్వామి ఆశీర్వాదం ఇచ్చారు స్వాములు అందరూ,ఈ కార్యక్రమం అంజనేయ స్వాములు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ఆధ్వర్యంలో లయన్ యుగంధర్ రెడ్డి భారతి

ఆర్థిక సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల ఇబ్రహీంపేటకు 10 డ్యూయల్ డిస్క్ బెంచీలను బహుకరణ
(ప్రజా గొంతుకన్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హాలియా: ఫిబ్రవరి: 22




లయన్స్ క్లబ్ నల్గొండ స్టార్స్ ఆధ్వర్యంలో లయన్ యుగంధర్ రెడ్డి భారతి ఆర్థిక సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల ఇబ్రహీంపేటకు 10 డ్యూయల్ డిస్క్ బెంచీలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి మరియు దాత లయన్ కీసరి యుగంధర్ రెడ్డి, లయన్ డిస్ట్రిక్ట్ 320 ఈ సెక్రటరీ శివశంకర్ రావు సింహాద్రి, ట్రెజర్ మురళీధర్ రెడ్డి, జి ఎన్ టి కోఆర్డినేటర్ కట్ట అనంతరెడ్డి, మార్కెటింగ్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి ఆదిరెడ్డి, జోన్ చైర్ పర్సన్ పక్కిర్ వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్, క్లబ్ సెక్రటరీ బండ నర్సిరెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు కీసర శ్రీనివాసరెడ్డి, మోహన్ ఐతరాజు, గుండ్ల అంజిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, జిన్నేపల్లి భాస్కర్ రెడ్డి, పాదం శీనయ్య మరియు గ్రామస్తులు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, సొసైటీ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య, అనుముల సాయి, రేఖ ఎల్లయ్య, పేరూరి శ్రీనివాస్, నలబోతు సోమయ్య సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్ తదితరులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల్లో వెంటనేతునికాకుమోడెంనరికించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






పేదలకు ఉపాధి కల్పించాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడం విస్తృతంగా నరికించాలని 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని.గత బోనస్ బకాయిలు చెల్లించాలని. బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో శనివారం చర్ల రేంజర్ అధికారికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.రంగారెడ్డి, జిల్లా నాయకురాలు కె.కల్పన,దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ సుజాత ,మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ,సరళ ,లక్ష్మక్క కృష్ణ,నాగరాజు,రాజశేఖర ,రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ.తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మంది కి ఉపాధి లభిస్తుందని ఇది ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసులకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉంటుందని ఆయన అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద ప్రమాదం.. కుప్పకూలిన పైకప్పు-

ఎడమగట్టు కాలువ సొరంగం పనుల్లో ఘోర చిక్కుకున్న 50మంది కూలీలు హుటాహుటిన బయల్దేరిన మంత్రి ఉత్తమ్.(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జునసాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి22



శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్‌లో ప్రమాదం జరిగింది..ఎస్ఎల్బీసీ సొరంగం కుప్పకూలింది. శనివారం ఉదయం ఎడవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడి కుప్పకూలింది. దీంతో 10 మంది కూలీలు గాయపడ్డారు. ప్రమాద సమయంలో 52 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. ఐదేండ్ల విరామం తర్వాత ఈ నెల 18న సొరంగం తవ్వకం పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.14వ కి.మీ దగ్గర మూడు మీటర్ల మేర పైకప్పు కుంగింది. ఎడమ వైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఎడమవైపు సొరంగం వద్ద 4 రోజుల క్రితం మళ్లీ పనులు మొదలయ్యాయి. ఇవాళ ఉదయం పనులు జరుగుతుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాద సమయంలో టన్నెల్‌లో 50 మంది కార్మికులు ఉన్నట్లు అంచనాలు వస్తున్నాయి. ఘటనా స్థలానికి వెళుతున్నారు నాగర్ కర్నూల్ ఎస్పీ భవ్ గైక్వాడ్. ఐదుగురు కార్మికులు అందులో చిక్కుకుపోయినట్లు చెబుతున్నారాయన. వారిని రక్షించేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. పైకప్పు కూలింది. అధికారులు ఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో పలువురు కార్మికులకు స్వల్పగాయాలు అయినట్లు తెలుస్తోంది. సహాయక చర్యలు ముమ్మరం చేయండి.సీఎం రేవంత్ రెడ్డి టన్నెల్ లో పైకప్పు కూలి కార్మికులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. ఘటన నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల వాఖ సలహాదారు, ఇతర అధికారులు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనా స్థలికి బయల్దేరి వెళ్లారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 22,కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కళమ్మ-శ్రీశైలం గారి కుమారుల (వినయ్ కుమార్, వివేకానంద) గార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు కొండమల్లేపల్లి మండల పరిధిలోని నల్గొండ రోడ్ విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని,చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సైదులు , గ్రామ నాయకులు, కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వం

– బొంతల చంద్రారెడ్డి, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన తర్వాత కార్పొరేట్ సంస్థలకు ప్రాయోద్యులు పెరిగాయని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. శనివారం అమరజీవి కందాల రంగారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా రెడ్డి బావి గ్రామంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించి రైతాంగ సంక్షేమాన్ని నిరాకరిస్తుందని, బడ్జెట్లో 16 కోట్ల మంది రైతాంగానికి 14 కోట్ల బ్యాంక్ బాకీలు ఉంటే ఇప్పటివరకు మాఫీ చేయని మోడీ ప్రభుత్వం 43 పెద్ద కార్పోరేట్ సంస్థల యొక్క బ్రాంచీల అప్పులు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారని వారు అన్నారు. ఎరువులకు ఇచ్చే సబ్సిడీ తగ్గించారని, వ్యవసాయ ఉపకరణాల రేట్లు పెంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెస్ పి చట్టాన్ని చట్టబద్ధం చేస్తానని రాతపూర్వక హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ అని వారు విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అనే విధానాన్ని బలపరిచే బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయని ఎడల పోటీ చేయడానికి అర్హత లేదని చట్టాన్ని ఎందుకు తీసుకురారని వారు ప్రశ్నించారు. కృష్ణా జలాలు తెలంగాణ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావలసిన నీటిని రాకుండా కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు ఏకపక్షంగా వ్యవహరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వారు ఎద్దేవ చేశారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాష్ట్రాల హక్కులను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని కృష్ణ గోదావరి బేసిన్ లో లభ్యం అయ్యే గ్యాస్ను న్యాయంగా ఉమ్మడి రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వకుండా వారికి అనుకూలమైన రాష్ట్రాలకు మళ్ళించడం దారుణమని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నెలకొన్న అనేక స్థానిక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం భవిష్యత్తులో సిపిఎం తీసుకోబోయే ప్రజా పోరాటాలను నిర్మిస్తూ ఈనెల 25వ తేదీన వలిగొండ మండలంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గడ్డం వెంకటేష్, రాగిరి కిష్టయ్య, గోశిక కరుణాకర్, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు చీరిక అలివేలు, మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మమ్మ, నందగిరి వసంత, రోడ్డ సోని, కొంతం సుశీల, జక్కిడి రామిరెడ్డి, బోదాసు వెంకటేష్, శాఖ కార్యదర్శి జంగయ్య, మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, రత్నం శ్రీకాంత్, గుండ్ల మహేష్, కొంతం శ్రీనివాసరెడ్డి, జక్కిడి రమణారెడ్డి భీమగోని బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిజెపి ఎమ్మెల్సీ ప్రచారం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 22 :



ఉమ్మడి మెదక్ జిల్లా ,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్. బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి అంజి రెడ్డి గారికి మల్క కొమరయ్య గారికి మద్దతుగా శివ్వంపేట మండలం లోని చెన్నాపూర్ , పెద్ద గొట్టిముక్ల గ్రామాలలో ప్రచారం చేసిన శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోండల్ రావు, జిల్లా యస్.సి సెల్ అధ్యక్షుడు బిక్షపతి,సీనియర్ నాయకులు నారాయణ గారి వినోద్ కుమార్, శివ్వంపేట బిజెవైయం అధ్యక్షులు బల్కంపేట భాస్కర్ శేఖర్ బాల మల్లేశా, మాదురబోయిన మల్లేషా. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక /న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలోని ఐరా గ్లోబల్ స్కూల్ (దీప్తి హై స్కూల్) లో శనివార రోజున స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. కలెక్టర్ గా వి అక్షిత డీఈవో తనుశ్రీ ఎంఈఓ వర్షిని చైర్మన్ స్ఫూర్తి డైరెక్టర్ శ్రీహరి ప్రిన్సిపల్ ప్రణీత్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ అనూష స్కూల్ ఇన్చార్జ్ గా సంయుక్త వ్యవహరించారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజశేఖర్ రెడ్డి చైర్మన్ అరుణ డైరెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కవలలు ఇద్దరు టీచర్లే.

చేగుంట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 22:



మెదక్ జిల్లా. చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన కవలలు ఇద్దరు టీచర్లు. గ్రామానికి చెందిన చల్ల రామకృష్ణ రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో, చల్లా లక్ష్మణ్ చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు. చల్లా ముత్యాలు మన్నెమ్మ దంపతులకు 1979లో జన్మించిన వీరిద్దరూ కవలలు కావడంతో అందరూ చల్లా బ్రదర్స్ అని పిలుస్తారు. అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం ప్రజా గొంతుక పత్రికలో విలువరించడం జరిగింది.

# ఐటీడీఏ పీవో రాహుల్ మరో వినూత్న ప్రయోగం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుదలకు రకరకాల ప్రయోగాలు చేస్తున్న భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ మరో నూతన విధానానికి శ్రీకారం చుట్టారు.భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ ఇప్పటికే గిరిజన విద్యా సంస్థల్లో అనేక ప్రయోగాత్మక విద్యాసంవత్సరాలను చేపట్టారు.ఇవన్నీ దాదాపు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పవచ్చు. విద్య అభ్యసన ప్రక్రియలో ఉద్దీపనం,పుస్తకం బాల బాలికలకు అందుబాటులో తెచ్చి విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.తెలుగు భాష, మాతృభాషపై పట్టు సాధించేందుకు అనేక టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. తాజాగా కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం ద్వారా పిల్లల విద్యా పరిణితి, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే పనికి పూనుకున్న విషయం విధితమే. ఈ క్రమంలో మరో వినూత్న ప్రయోగానికి పివో రాహుల్ శ్రీకారం చుట్టి గిరిజన విద్యా సంస్థల్లో టెన్త్ లో టాపర్స్ కు ఐటీడీఏ అండగా నిలిచే అంశాన్ని తెరపైకి తెచ్చారు.ఇందుకోసం పిఓ రాహుల్ కసరత్తులు చేశారు.పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు పరీక్ష పెట్టి వారిలో మెరుగైన పిల్లలను ప్రతి పాఠశాలకు ఐదుగురు చొప్పున ఎంపిక చేసి వారికి ప్రత్యేక తర్ఫీదు ఇప్పించారు. ఆశ్రమ పాఠశాలలు,గిరిజన గురుకులాల్లో 335 మంది బాలబాలికలను ఎంపిక చేసి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల్లో టాపర్స్ ను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహకం అందజేసేందుకు పిఓ ప్లాన్ చేశారు.టెన్త్ తర్వాత పై చదువులోకి వారికి అండగా నిలవడమే కాకుండా కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు ఇప్పించి వారిని మరింత ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నారు.వీరికి ప్రత్యేక నగదు పురస్కారం,స్టడీ మెటీరియల్స్ కూడా అందించనున్నారు.వారు లక్ష్యాలను సాధించేంతవరకు ఐటీడీఏ అండగా నిలిచేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటువంటి ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష భద్రాచలం ఐటిడిఏ చరిత్రలో ఇదే మొదటిది కావడం గమనార్హం.గిరి బిడ్డల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఐఏఎస్ రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించాల్సిందే.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నదేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 22,కొండమల్లేపల్లి




కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుంటిమడుగు గ్రామంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా శనివారం రోజున చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా తరగతులను బోధించారు. సౌమ్య ప్రణవి భవ్య శ్రీ కావేరి జయశ్రీ సిహెచ్ రేవంత్ మనోజ్ శ్రీధర్ రెడ్డి రేవంత్ వారి వారి పాత్రను ఎంతో ఆసక్తికరంగా ప్రదర్శించారు.ఇందులో ఏఏపిసి చైర్మన్ మంజుల మరియు ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి భాగ్యలక్ష్మి సువర్ణ లావణ్య మరియు సి ఆర్ పి వినోద తదితరులు పాల్గొన్నారు.



## ది ఇంగ్లీష్ స్కాలల్ స్కూల్ సైన్స్ ఫెయిర్ లో శంభీపూర్ క్రిష్ణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో శనివారం ది ఇంగ్లిష్ స్కాలర్ స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారుఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, స్థానిక నాయకులు, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## నూతనవధువరులనుఆశీర్వాదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 22 ఫిబ్రవరి 2025.



చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోడ తిరుపతి-పద్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన జంటను ఆశీర్వాదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి , ఎమ్మెల్యే తో పాటు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు, నాయకులు రామచంద్రు నాయక్, జరుపుల ప్రవీణ్,బిట్ల శ్రీనివాస్,యాకుబ్ పాషా, వీరాస్వామి,బోడ కిషన్, జరుపుల బిక్షం, రజినీకార్ రెడ్డి, మహేందర్,మెండె విజేందర్, రంజిత్ కూమార్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాలకు కొండంత అండ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జంగిలిగొండ గ్రామంలో రోటి బండ తండా లో గత 4 నెలల క్రితం ఆంగోత్ శంకర్ 30,000 వేల రూపాయల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేశారు దురదృష్టవశాత్తు అతను గుండెపోటుతో మరణించడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో దీన గాధలో మునిగిపోయింది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసినందువలన ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ,ఆంగోత్ శంకర్ నామిని అతని కూతురు , అజ్మీర కావ్య కు ఈ రోజు 5,64,258 చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం , అట్లా సురేష్ మరియు టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రూనాయక్ , చెక్కును వారి చేతుల మీదగా వారికి అందించారు అనంతరం ఏజీఎం అట్లా సురేష్, మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో యజమాని తప్పనిసరి వారి ఆదాయంలో కొంతైనా పక్కనపెట్టి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి అండగా ఉంటుందని ఆ కుటుంబం బజారున పడకుండా మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు కాట్రపల్లి గ్రామానికి చెందిన టిపిసిసి సభ్యులు దస్రు నాయక్ మాట్లాడుతూ ఈ రోజులలో ఉదయం లేస్తే బైకుల మీద బస్సుల మీద ఉరుకులు పరుగులు నిమిషం తీరికలేకుండా ప్రయాణాలు చేస్తూ ఏదో ఒక ప్రమాద రూపేనా ప్రాణాలు కోల్పోతున్న యువకులు పెద్దలు చిన్నలు ప్రతిరోజు టీవీలలో పేపర్లలో ఎన్నో సంఘటనలు చూస్తున్నాం కుటుంబంలో కనీసం ఒకరైన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాలని గ్యారంటీ పాలసీలు ఉన్నాయని కుటుంబంలో కుటుంబ యజమాని తప్పకుండా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ మేనేజర్ బండి వినయ్ , భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ సంతోష్ , మహబూబాబాద్ మేనేజర్ శరత్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి వో లు చాగంటి రాములు , జ్యోతుల మంజుల నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన ,పబ్బతి సుధాకర్ , మరియు యూనిట్ మేనేజర్లు సాయికుమార్ ,శివలాల్ ,రమేష్ వారి బృందం పాల్గొన్నారు

# సీఏం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం :

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కేఏల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల్ అమీర్ పేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోల్కొండ రాములు అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రి లో చేరగా వైద్య ఖర్చుల కొరకు కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్ ద్వారా మాజీ ఎమ్మెల్యే కేఏల్ఆర్ ని సంప్రదించగా కేఏల్ఆర్ వెంటనే స్పందించి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు సీఏం రిలీఫ్ ఫండ్ ద్వారా ?150,000 రూపాయల ఎల్ఓసీ( ఎల్ ఓ సి ) భాదితుని కుటుంబ సభ్యునికి కేఏల్ఆర్ అందజేయడం జరిగింది.ఆపద లో ఉన్న వారికి పార్టీలకతీతంగా కేఏల్ఆర్ సేవకుడే నాయకుడు అనే నినాదంతో..... అదుకుంటున్నాడని ప్రజలు మేచ్చుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గోల్లూరి,కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, శివ మరియు మండల కాంగ్రెస్ నాయుకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీ యందు హెడ్మాస్టర్ కంచర్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ తరగతుల పిల్లలకు ఉత్సాహంగా పాఠాలు బోధించారు.ఆటలు ఆడించారు అదేవిధంగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులు పాఠశాల నిర్వహణ గురించి తెలుసుకొని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ ఎం అరుణ పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి అన్నపూర్ణ దుర్గాబాయి సబిత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ గా టీ నందు డిఈఓ భరత్ ఎంఈఓ అయేషా ఎంఎన్ఓ సరయు హెచ్ఎం సహస్ర చైర్మన్ శ్రద్ధ డివైడి ఈ ఓ గా విగ్నేష్ కాంప్లెక్స్ హెచ్ఎం చరణ్ ఎండిఓ తేజశ్రీ పాల్గొన్నారు హెచ్ఎం కే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల శ్రద్ధగా చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశీస్సులు అందించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్ కష్టజీవులకు మొండి చేయి.... పాలమాకుల జంగయ్య

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో....కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్. పేదవాళ్లను కొట్టి బడా పారిశ్రామికవేత్తలకుపెడుతున్న నరేంద్ర మోడీసిపిఐ జిల్లా కార్యదర్శి. పాలమాకుల జంగయ్యకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ల కోసం తప్ప కార్మికులకు కష్టజీవులకు ఉపయోగపడే బడ్జెట్ కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శ శనివారం నాడు తుక్కుగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ వ్యవసాయ రంగానికి మొండి చేయి చూపిందని వృత్తిదారులను దళిత గిరిజన శ్రామిక వర్గానికి మొండి చేయి చూపిందని గతంలో ఏనాడూ లేని విధంగా కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన మండిపడ్డారుసిపిఐ 100 సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుకమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న ఏనాడు అధికారంలో లేకపోయినా పదవులు రాకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం ఎత్తిన ఎర్రజెండా వదలకుండా వందేళ్లుగా కష్టపడుతున్న కమ్యూనిస్టు యోధులకు నాయకులకు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానం చేయాలని ఆయన కోరారుదోపిడి వర్గాల కోటలను బద్దలు కొట్టే విధంగా కమ్యూనిస్టుల పోరాటాలు ఉండాలని కార్మిక రాజ్య స్థాపన కోసం ప్రతి కష్టజీవి ఎర్రజెండా చేతబట్టి పోరాటం నిర్వహించాలని ఆయన అన్నారు ఎర్రజెండా లేకపోతే దోపిడిదారులు దగా కోరులు కార్పొరేట్ సంస్థలు పేదలను మరింత పీడించి దోచుకునేవారని ఎర్రజెండా వచ్చిన తర్వాత దోపిడీ కొంత మేరకు అడ్డుకోగలిగామని అయినా వారి దోపిడీకి అంతే లేకుండా పోయిందని ఆయన అన్నారుసిపిఐ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తుక్కుగూడలో జిల్లాస్థాయి సెమినార్ మార్చి 11న నిర్వహిస్తున్నామని ఈ సెమినార్ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రొఫెసర్ హరగోపాల్ ప్రముఖ జర్నలిస్టు విశ్లేషకుడు పాశం యాదగిరి పాల్గొంటారని ఆయన తెలిపారువిలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు పాల్గొని మాట్లాడారు ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ బాలాపూర్ మండల కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ రెడ్డి , కందుకూరు మండల కె. రాజు.మండల నాయకులు దేవేందర్ గౌడ్ ,డి .బ్రహ్మచారి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారుఅభినందనలతో......మీ దత్తు నాయక్ మహేశ్వరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి

# నేడే ఐదవ తరగతి అభ్యర్థుల ప్రవేశ పరీక్ష

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆదివారం రోజున 23.2. 2025 టీజీ సెట్ బంగారుగడ్డలోని టీజీఆర్ఎస్ జెసి (జి )చౌటుప్పల్ లో ఐదో తరగతి గాను 192 అభ్యర్థుల ప్రవేశ పరీక్ష రాస్తున్నట్లు ప్రిన్సిపల్ కొండూరు సరోజమ్మ పేర్కొన్నారు .ప్రవేశ సమయం 11ఏఎం నుండి 1 పిఎం వరకు. అభ్యర్థులను 10 ఏఎం కి పరీక్ష గదిలోకి అనుమతించబడును తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకుని సమయానికి వచ్చి వారి పిల్లలు ఏ గదిలో కేటాయించారని నిర్ధారణ చేసుకోగలరు.వచ్చేటప్పుడు అభ్యర్థి యొక్క ఆధార్ కార్డు హాల్ టికెట్ బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకొని రాగలరు. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష గదిలోక అనుమతించబడదని తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై శాసనమండలిలో గొంతుక నౌతా

ఉపాధ్యా ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసంను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 22) సూర్యాపేట:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ, నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు జంగిటి కైలాసం ను ప్రభుత్వ అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెసిడెన్షియల్ స్కూలు ఉపాధ్యాయులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, ప్రైవేట్ అధ్యాపకులు, బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నెంబర్ 11లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు, ఆర్ వి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసం కోరారు.జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు టి యుటిఎఫ్ ను 2011 సంవత్సరం లో ఏర్పాటు చేశామని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గతంలో గెలిచిన వారు ప్రభుత్వం లో కలిసిపోయి ఉపాధ్యాయుల పిఆర్సీ, డిఏ, బకాయిలను మంజూరు చేయించడంలో విఫలమయ్యారని తెలిపారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యల ను ప్రభుత్వం, శాసన మండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అంకిత భావం తో కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయన వెంట అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాలకు కొండంత అండ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జంగిలిగొండ గ్రామంలో రోటి బండ తండా లో గత 4 నెలల క్రితం ఆంగోత్ శంకర్ 30,000 వేల రూపాయల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేశారు దురదృష్టవశాత్తు అతను గుండెపోటుతో మరణించడంతో కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో దీన గాధలో మునిగిపోయింది శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసినందువలన ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ,ఆంగోత్ శంకర్ నామిని అతని కూతురు , అజ్మీర కావ్య కు ఈ రోజు 5,64,258 చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం , అట్లా సురేష్ మరియు టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రూనాయక్ , చెక్కును వారి చేతుల మీదగా వారికి అందించారు అనంతరం ఏజీఎం అట్లా సురేష్, మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో యజమాని తప్పనిసరి వారి ఆదాయంలో కొంతైనా పక్కనపెట్టి లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కుటుంబానికి అండగా ఉంటుందని ఆ కుటుంబం బజారున పడకుండా మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నా దస్రు నాయక్ మాట్లాడుతూ ఈ రోజులలో ఉదయం లేస్తే బైకుల మీద బస్సుల మీద ఉరుకులు పరుగులు నిమిషం తీరికలేకుండా ప్రయాణాలు చేస్తూ ఏదో ఒక ప్రమాద రూపేనా ప్రాణాలు కోల్పోతున్న యువకులు పెద్దలు చిన్నలు ప్రతిరోజు టీవీలలో పేపర్లలో ఎన్నో సంఘటనలు చూస్తున్నాం కుటుంబంలో కనీసం ఒకరైన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాలని గ్యారంటీ పాలసీలు ఉన్నాయని కుటుంబంలో కుటుంబ యజమాని తప్పకుండా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ డివిజన్ మేనేజర్ బండి వినయ్ , భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ సంతోష్ , మహబూబాబాద్ మేనేజర్ శరత్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డి వో లు చాగంటి రాములు , జ్యోతుల మంజుల నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన ,పబ్బతి సుధాకర్ , మరియు యూనిట్ మేనేజర్లు సాయికుమార్ ,శివలాల్ ,రమేష్ వారి బృందం పాల్గొన్నారు

## మహాశివరాత్రి రోజున మహేశ్వరం స్వామివారి దర్శనానికి వస్తాను.... మాజీ మంత్రి

ఈనెల 26న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా మాజీ మంత్రి సబితఇంద్ర రెడ్డికి ఆహ్వానం ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని అంగరంగ వైభవంగా జరిగే...మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 26 తేదీన నుండి 4 రోజుల పాటు జరగబోయే "శ్రీ శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి"బ్రహ్మోత్సవములకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానంచిన మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ?శివరాత్రి? రోజు వస్తానని మాట ఇచ్చిన సబితా ఇంద్రారెడ్డి



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం తుక్కుగుడా మున్సిపాలిటీ పరిధిలోని సీఎంర్ఫ్ చెక్కులను తుక్కుగుడా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేసిన మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి

## బీసీ కులగణ పైరాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా /ప్రతినిధి(నవీన్):



బీసీ కులగణ న పై జ్యోతిభా పూలే ప్రజాభవన్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంత రావు తో పాటు హాజరైన మాజీ మంత్రి మరియు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య.వీరితోపాటు ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి నెరవేర్చలేని ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్లు మండల కేంద్రంలోని వైసిపి మాజీ మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఇంకా కొంతమందికి రుణమాఫీ అందరి వారి ఉన్నారు నిరుద్యోగులకు జీవన భృతి 3000 వేస్తామని చెప్పి ఇంతవరకు ఆ జీవన భృతి ఇవ్వని ఇవ్వలేదు డిగ్రీ చదువుతున్న బాలికలకు స్కూటీ లని చెప్పి వారికి కూడా ఏమీ ఇవ్వలేదని కౌలు రైతులకు 15000 రూపాయలు ఇస్తామని ఇంతవరకు వేయకపోయాయి స్త్రీలకు 15000 రూపాయలు ఇస్తామన్నారు అదీ లేదు ఇంద్రమ్మ ఇల్లు లేవు రేషన్ కార్డులు లేవు చదువుకునే ప్రతి పిల్లలకు ఫీజు రీయంటు అన్నారు అది లేదు ఈ తెలంగాణ రాష్ట్రంలోని ఈ ఖమ్మం జిల్లాలో బలమైన నాయకులు మరియు బలమైన మంత్రులు ఈ ఖమ్మం జిల్లాని రూపు రేఖలు ఇచ్చే విధంగా ఉండాలని కులాలు, మతాలు రాజకీయాలు అతీతంగా ప్రతి ఒక్కరికి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని మరియు గతంలో దళిత బంధు అంబేద్కర్ అభయాసం 12 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరుకుంటున్నాం.



## వేసవిలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో కమిషనర్ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బి ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఐ మల్లేష్ మరి ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మా సర్వే బలహీన వర్గాల భావోద్వేగం..

– లిరాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"లి

కులగణన సర్వేపై బిజెపి, టిఆర్ఎస్ కుట్రలులి పతి నియోజకవర్గంలో కులగణన సర్వేకు మద్దతుగా సదస్సులులి

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో





తెలంగాణలో సాహసోపేతమైన కుల గణన సర్వే బలహీన వర్గాల భావోద్వేగం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ నేతలకు సూచించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మీడియాకు తెలిపారు. శనివారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ సంఘాల నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే శంకర్, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్ లు తదితరులు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశ అనంతరం ఎమ్మెల్యే శంకర్ స్థానిక మీడియాతో మాట్లాడారు.బీసీ కులగణనను అన్ని వర్గాలు నియోజకవర్గ వ్యాప్తంగా బలపరచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి సూచించారని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే ఈ సమావేశాలకు అందరూ కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు, కానీ కుల గణన విషయంలో మాత్రం రాజకీయాలకు అతీతంగా సహకరించాలని తెలిపారు. సర్వేలో పాల్గొనని వారి ఇంటి ముందు డప్పు కొట్టండి, బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. బీసీల కోసం సర్వే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో తాను కూడా ఒక సభ్యుడిగా ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని తెలిపారు. తమ ప్రభుత్వం తల ఎత్తుకుని తిరిగే పని చేశారన్నారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి అందరికీ చెప్పాలని, ఈ లెక్కలు కాదు, కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి స్వయంగా తెలిపారన్నారు. ఈ నివేదికను బలపరిచితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం సమావేశంలో తనకు కూడా రజక సంఘం సమావేశం గురించి నేరుగా ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు, ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదని, బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయని అందుకే లెక్క సరిగ్గా, ఆధారాలతో సహా చేశాం అని తెలిపారు. కంప్యూటర్‌లోనే కాదు, సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ప్రభుత్వం ఉంచిందని చరిత్రలో కులగణన సర్వే నిలిచిపోతుందని అన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి


ఆరిఫ్ మెటల్ అండ్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ షాప్ నుప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 22) సూర్యాపేట :



నాణ్యమైన వస్తు సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టిపిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ షాప్ ను వారుప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద పెద్ద నగరాలకు ధీటుగా సూర్యాపేట అభివృద్ధి చెందుతూ అనేక రకాల వ్యాపారాలకు నిలయంగా మారిందన్నారు. అన్ని రకాల వ్యాపారాలకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరిఫ్ మెటల్ అండ్ ఫ్యాబ్రికేషన్ వర్క్స్ వారు కూడా వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వినియోగదారుల నమ్మకాన్ని పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎండీ.ఆరిపుద్దీన్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధునాతన టెక్నాలజీతో తాము అందించే మెటల్ అండ్ ఫ్యాబ్రికేషన్స్ వర్క్స్ ను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, నాయకులు సునీల్ రెడ్డి, పొలగాని బాలు గౌడ్,పందిరి మల్లేష్,నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, దివ్య, హజీమ్,బాబా, ఆసిఫ్,హామన్ అద్నాన్,అబ్దుల్ లతీఫ్, మునిఫ్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం: కెఎల్ఆర్

బిజెపి బీఆర్ఎస్ లకు తెలంగాణలో మనుగడ లేదు సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా చేరికలు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మనుగడ లేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి భారీగా కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్.సామాజిక న్యాయం సీఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తుందన్నారు.కొత్తగా పార్టీలో చేరిన తగిన గుర్తింపు ఇస్తామని లక్ష్మారెడ్డి చెప్పారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ తిరుగు లేని శక్తిగా మారిందని కిచ్చెన్న గుర్తు చేశారు.బీఆర్ఎస్, బీజేపీకి నాయకత్వ లేమి ఉందన్నారు. ఎవరొచ్చినా పార్టీలోకి ఆహ్వానిస్తామని కేఎల్ఆర్ తెలిపారు.భవిష్యత్ లో మరిన్ని చేరికలు ఉంటాయని కిచ్చెన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వెంకటేష్, పవన్, సురేష్, హరీష్, పరమేశ్, మల్లేష్, యాదయ్య, శ్రీశైలం, రఘుపతి, రాజు, ఇంద్రకంటి నరసింహ, రావుల సోమేష్, గండికోట శ్రీను, వెంకటేశ్, కొమురయ్య పాల్గొన్నారు.

# మార్చ్ 2న కళ్యాణ మహోత్సవ వేడుకల్లో

## పాల్గొనాలని మాజీ మంత్రి సబితా ఇంద్రరెడ్డికి ఆహ్వానం

సిపిఐ పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు పల్నాటి యాదయ్య
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వివాహ పత్రిక అందచేసిన సిపిఐ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య మరియు బీసీ, ఎస్సీ ,ఎస్టి మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు నరేష్ నేత

# మహాశివరాత్రి మహోత్సవములు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో 51 వ వార్షిక మహాశివరాత్రి మహోత్సవము 25 265 మంగళవారం నుండి 26 2025 బుధవారం వరకు జరుగును.ఇట్టి ఉత్సవములకు సంబంధించిన కరపత్రము స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబడిందని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమము ఉత్సవ నిర్వాహకులు ఉప్పల కృష్ణ గుప్తా కుసుమ, అశోక్ కుమార్ గుప్తా పద్మ దంపతులచే నిర్వహించబడునని నిర్వాహకులు ఉప్పల కృష్ణ తెలియజేశారు

## గట్టు మండల స్థాయి ప్రతిభ ఉత్సవాలలో గెలుపొందిన ఎంపీపీ ఎస్

# ఆలూరు విద్యార్థులతో గౌరవ ఎంఈఓ గారు



# సమస్యలు లేని కాలనీలుగా మార్చాలి: కేఎల్ఆర్

జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడిన కాంగ్రెస్ నేత ఆర్కేపురం డివిజన్ లో సీసీ కెమెరాల ఏర్పాటు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జీహెచ్ఎంసీ పరిధి ఆర్కేపురం డివిజన్ లో సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్, ఓపెన్ జీమ్స్, పార్కుల్లో మౌలిక సదుపాయాలపై డివిజన్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిశారు.తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో పలు కాలనీల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గాన్ని సమస్యలు లేని మహానగరంగా మార్చేందుకు కృషి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు కేఎల్ఆర్.ఆర్థికమంత్రిని ఒప్పించి.. ప్రత్యేక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని కిచ్చెన్న హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ నగర్ లో నెలకొన్న సమస్యలు తీర్చేందుకు స్వయంగా పర్యటించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, ఆర్కేపురం పురప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ రాంరాజ్ కూతురి యాషిక రాజ్ ఐదవ పుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ లీమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ కూతురి ఐదు సంవత్సరాల పుట్టినరోజు సందర్భంగా స్వగృహంలో గణపతి హోమం చేసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, డాక్టర్లు సన్నిహితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ రాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు వేడుకలను ఆచరించారు. ఈ వేడుకలలో డాక్టర్ రాం రాజ్, డాక్టర్ స్మిత్త, డాక్టర్ శ్యామ్ సుందర్, డాక్టర్ యశోద, డాక్టర్ శ్వేతా మరియు ఇతరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యం మరియు సుఖసంతోషాల కోసం ప్రార్థనలు చేయడం ద్వారా వేడుకలు ప్రారంభించారు.హాస్పిటల్ సిబ్బంది డాక్టర్లు ఈ వేడుకలలో పాల్గొని డాక్టర్ రామ్ రాజ్ అతని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ రాజ్ తన కుటుంబం, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు సాంస్కృతిక కుటుంబ సంబంధాలను బలపరచడంతో పాటు, సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఉత్తమమైన సందర్భంగా నిలిచాయి.

# జల సాధన సమితి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడి పల్లి గ్రామంలో సాగునీటి కోసం శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి గుడి ఆవరణములో శ్రీశ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి మండల ఉపాధ్యక్షులు చీకూరి ఈదయ్య, వేన్ రెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన రైతుల సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సాగునీటి కోసం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల జల సాధన సమితి ఉపాధ్యక్షులు ఈదయ్య, మోహన్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో తంగడిపల్లి గ్రామం పెద్దది.ఈ గ్రామంలో ఉన్న చెరువు పారు గడి సుమారు 1000 ఎకరాల విస్తీర్ణం లో ఉంటుంది. ఒకసారి చెరువు నిండినట్లయితే వెయ్యి ఎకరాలలో పంట పండుతుంది. చింతలగూడెం గ్రామం వరకు సాగునీరు అందుతుంది. ఒకసారి చెరువు నిండినట్లయితే సుమారు మూడు సంవత్సరముల వరకు గ్రామంలో మంచినీటి కొరత ఉండేది కాదు. సాగునీరు సౌకర్యం ఉన్నట్లయితే అందరికీ పని దొరుకుతుందని అన్నారు. చెరువు సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. చెరువు నిండినట్లయితే పీపల్ పహాడ్, దేవలమ్మ నాగవరం గ్రామాల వరకు నీరు వస్తుంది. మరియు చుట్టుపక్కల గ్రామాలలో గాని,చెరువు కింద ఉన్న బోర్ బావులలో కూడా నీరు సమృద్ధిగా ఉంటుందని తెలిపారు. శ్రీ ఆందోల్ జన సాధన సమితి సాగునీటి కోసం చేసే ఉద్యమంలో మేము కూడా పునరు అంకితం కావాలని గ్రామంలో ఉన్న రైతులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగా బొప్పిడి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశం, గౌరవ సలహాదారులుగా అరిగే బీరయ్య, సిలువేరు నరసింహ, ఉపాధ్యక్షులుగా గుండెబోయిన సత్యనారాయణ, బండి వెంకటేశం, ఎర్రబోతు శేఖర్ రెడ్డి, బుంగపట్ల రవి, సహాయ కార్యదర్శులుగా బొజ్జ వెంకన్న, ఎర్రబోతు శ్రీనివాస్ రెడ్డి, ఇట్టగోని జంగయ్య, కోశాధికారి బొడ్డు రామదాసు, కార్యవర్గ సభ్యులుగా మిద్దెల రంగయ్య, కేతరాజు గోపాలు, గట్టు రామచంద్రం, అరిగే వీరస్వామి, జాల జంగయ్య, గంధంసిరి ఎల్లయ్య, కందుల పుల్లయ్య, చింతల గణేష్, అంతటి విష్ణు, సిలివేరు యాదయ్య, సిలివేరు జంగయ్య, జాల నరసింహ, కందుల సత్తయ్య, సొప్పరి శంకరయ్య, గట్టు లింగస్వామి, సోప్పరి అంజయ్య, బుట్టి లలిత, బుట్టి లక్ష్మమ్మ మరియు రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలకు ఎద్దుల బండిని బహుకరించిన మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక పెబ్బేరు:

పెబ్బేరు మున్సిపాలిటీ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి పెబ్బేరు మాజీ సర్పంచ్ అక్కి సుశీల, శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ గౌరవ మల్లు రవి, శ్రీ గౌరవ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సమీక్షంలో ఎద్దుల బండిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో నేడు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచారంలో పార్టీ శ్రేణులతో సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

కేతన్ పల్లి మున్సిపాలిటీ లో కేంద్రమంత్రి బండి సంజయ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగాక్యతనపల్లి మున్సిపాలిటీ ఎమ్మెన్నార్ గార్డెన్లో మంచిర్యాల చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల పార్టీ శ్రేణులు , గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్లు తొ సమావేశం కానున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగునురి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు సమావేశ ప్రాంగాన్ని, నాయకులు ఆర్మూళ్ళ పోషం, దుర్గం అశోక్,పట్టి కృష్ణ, బంగారి వేణు, డివి దీక్షితులు, కాశెట్టి నాగేశ్వర్ రావ్, రచర్ల సంతోష్, మద్దెర్ల శ్రీనివాస్ తొ పరిశీలించారు

# శనివారం రాత్రికే భారత సైన్యం రాబోతోంది.. మంత్రి ఉత్తమ్ ప్రకటన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

శ్రీశైలం ఎస్ఎల్బీసీలో జరిగిన ప్రమాదం కారణంగా ఎస్ఎల్బిసి టన్నెల్ లో చిక్కుకుపోయిన 8 మందిని కాపాడేందుకు భారత సైన్యం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా తలెత్తే ప్రమాదాలను కాపాడే బృందం శనివారం రాత్రి వరకు ప్రమాదవస్థలికి చేరుకుంటారని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.శనివారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఎస్ఎల్బీసీలో పనులు ప్రారంభం అయ్యాయి.. ఒక దగ్గర చిన్న క్రాక్ ఏర్పడి.. ఒక్కసారిగా కులడంతో ప్రమాదం సంభవించినట్లుగా మంత్రులు తెలిపారు. బోర్ మిషన్ ముందు కొంతమంది.. కుడి.. యడమల పక్కన మరికొందరు.. వెనకాల కొంతమంది కార్మికులు వెళుతుండగా 14 కిలోమీటర్ వద్ద 8 మీటర్ల మేరా మట్టికూలి టన్నెల్ మూసుకుపోయిందని మంత్రులు తెలిపారు. బోర్ మిషన్ ముందు వెళ్లినవారు మినహాయించి మిగిలిన వారు అందరూ సురక్షితంగా బయటకు రాగలిగారని మంత్రులు.. సంబంధిత కంపెనీ ఉద్యోగులు వెల్లడించారు. టన్నెల్లో మిగిలిపోయిన వారిని కాపాడేందుకు స్థానికంగా ఉన్న రిస్కీ టీం, పోలీసులు, ఇతర సిబ్బంది ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకపోయింది. వీరిని కాపాడేందుకు భారత సైన్యాన్ని, నేషనల్ డిజాస్టర్ టీంను రప్పిస్తున్నామని.. వారు శనివారం రాత్రి వరకు శ్రీశైలంకు చేరుకొని టన్నెల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రులు తెలిపారు.



# ప్రసన్న హరికృష్ణ ను ఎమ్మెల్సీగా గెలిపించాలని బీసీ సంఘాల నాయకులు ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శనివారం

బీసీ జేఏసీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని లైబ్రరీ విద్యార్థినీ విద్యార్థులతో అదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రసన్న హరికృష్ణ మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాల్సిందిగా అశోక అకాడమిక్ చైర్మన్, నిరుద్యోగ హక్కుల రాష్ట్ర చైర్మన్ అశోక్ గ్రాడియేషన్ బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్, గజ్జెల్లి వెంకటయ్య, అడ్వకేట్ నటేశ్వర్, జాతీయ బీసీ సంఘం జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండేల్ల శ్రీనివాస్, బీసీ జేఏసీ యువజన నాయకుడు పెద్దల చంద్రకాంత్, ఎండి లతీఫ్, సయ్యద్ సాకీర్ విద్యార్థులను ఓటు వేయాలని కోరినారు



# ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామకం

ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక చైర్మన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

ప్రజా గొంతుక /రంగారెడ్డి, ఫిబ్రవరి 22:



బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చైర్మన్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భం పురస్కరించుకొని, తెలంగాణ బీసీ ఐక్యవేదిక చైర్మన్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ద్వారా ఘన సన్మానం జరిగింది. బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించడం సంతోషంగా ఉందని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ముదిరాజులు కూడా బీసీలే. బీసీల ఉద్యమంలో అన్ని విధాల నేను సహకరిస్తాను. న్యాయపోరాటంలో బీసీలకు సహాయం చేస్తాను" అని వాగ్దానం చేశారు. బేరి రామచంద్ర యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సేవలను గుర్తించుకొని, "భవిష్యత్తులో కూడా మీ సేవలు అవసరం. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి న్యాయపోరాటం చేయక తప్పదు" అని కోరారు. రాజకీయంగా, సామాజికంగా అన్యాయానికి గురి అయి అన్ని విధాల పేదరికంలో మగ్గుతున్న బీసీ కులాలకు రాజ్యాంగపరంగా న్యాయం చేయాలని జ్ఞానేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రికి తెలియజేయాలని సందేశం పంపారు. ముదిరాజ్ సంఘాలకు మరియు బీసీలను కలుపుకొని అన్ని విధాల న్యాయం జరిగేటట్టు ముఖ్యమంత్రికి ఒప్పించి, ప్రభుత్వం ద్వారా బడ్జెట్లోనూ, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల్లోనూ సహాయం చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. జ్ఞానేశ్వర్ కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చి, బీసీ కులాల అందరికీ ఏ విధంగా అన్యాయం జరుగుతుందో వివరిస్తానని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ తో పాటు, జంగయ్య యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, రాఘవేందర్ గౌడ్, రజక సంఘం కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం, పద్మశాలి సంఘం బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బెస్ట్ స్కూల్ గా ఎం.పీ.పీ.ఎస్ ఉయ్యాల బడవ.

భద్రాద్రి కొత్తగూడెం/ప్రజా గొంతుక న్యూస్:




ఈరోజు భద్రాది కొత్తగూడెం జిల్లా,లక్ష్మీదేవి పల్లి మండలం, చాతకుండా కాంప్లెక్స్ లెవెల్ లో %ఖీూచీ% బాలమేళ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం గారు స్ట్రాంగ్ టీచర్ ప్రతి పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాల రికార్డ్స్ మరియు పాఠశాల పరిసరాలు అక్కడ పిల్లల సామర్థ్యాలను పరీక్షించగా ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు ఎంపీపీఎస్ ఉయ్యాల బాడవ పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్రాలు వాటి రాజధానులు వారు మాట్లాడే భాషతోపాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల పేర్లు,జిల్లాలోని అన్ని మండలాల పేర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పేర్లు, దేశం నుండి మండల%శీ% వరకు వివిధ హెూదాలో పనిచేస్తున్న వారి పేర్లను అత్యవసర సర్వీసులైన అన్ని టోల్ ఫ్రీ నెంబర్లు వాటి యొక్క ప్రాధాన్యతను అదేవిధంగా ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు మరి తాత్పర్యం జిల్లాలో కలెక్టర్ గారు ప్రవేశపెట్టిన 100 డేస్ ప్రోగ్రామ్స్ మరియు రాత అంశాలను పరిశీలించి కాంప్లెక్స్ లోనే ఒక బెస్ట్ స్కూల్ గా ప్రశంసా పత్రం తో పాటు మెమొంటో శాలువాతో ఇరువురు ఉపాధ్యాయులును పాయం ఆనందరావు గారు (ఏ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ) బానోత్ రాములు నాయక్ గారు (టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) వారిని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్ మండల విద్యాశాఖ అధికారి మరియు కాంప్లెక్స్ హెచ్ఎం పి.కృష్ణయ్య, మైలారం కాంప్లెస్ హెచ్ఎం రాజమౌళి లక్ష్మీదేవి పల్లి హై స్కూల్ హెచ్ఎం కొండలరావు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పిల్లలు కలిసి వారికి ఈరోజు బెస్ట్ స్కూల్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం %ఖీూచీ యావీ% బాలమేళాలో ఈవిధ అంశాలలో పిల్లల సామర్థ్యాలను పరీక్షించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్?లో ప్రమాదానికి కారణం ఏంటి.. అసలేం జరిగింది..?

10 మందికిపైగా కూలీలకు గాయాలు 22 మంది సేఫ్.. 8 మంది మిస్సింగ్ 3 మీటర్ల వరకు కుంగిన పై కప్పు రిటైనింగ్ వాల్ కడుతుండగా ఘటన కొనసాగుతున్న సహాయక చర్యలు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ పనుల్లో అపశృతి చోటు చేసుకుంది. అమ్రాబాద్ మండలంలోని దోమలపెంట సమీపంలో టన్నెల్ రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర కుంగిపోయింది. శనివారం ఉదయం సొరంగ మార్గం వద్ద సుమారు మూడు మీటర్ల మేర పై కప్పు కుంగింది. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో పది మంది కార్మికులు గాయపడ్డారు. బాధితులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు.మరో ఏడుగురి ఆచూకీ తెలియడం లేదని బాధిత కార్మికులు తెలిపారు. ఆ సమయంలో సొరంగంలో యాభై మంది వరకు ఉన్నారంటున్నారు. వారిని బయటికి రప్పించేందుకు అధికారులు హుటాహుటిన సహాయ చర్యలు ప్రారంభించారు. ఇదిలా ఉండగా ప్రమాదం విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుటాహుటిన దోమల పెంట బయల్దేరి వెళ్లారు. మంత్రి జూపల్లి కూడా సంఘటనా స్థలానికి వెళ్లారు. ఐదేండ్ల సుదీర్ఘ విరామం తతర్వాత ఈ మధ్య ఎస్ఎల్బీసీ పనులు ప్రారంభమయ్యాయి.టన్నెల్ లోపలికి నీళ్లొచ్చాయి: మంత్రి ఉత్తమ్టన్నెల్ లోపలికి నీళ్లొచ్చాయని తెలుస్తోందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇంకా పూర్తి సమాచారం రావాల్సి ఉందన్నారు. 'ఇంకా ఎవరైనా టన్నెల్ లో చిక్కుకు పోయారా అనేది తెలియడం లేదు. కాంట్రాక్టర్ కు సంబంధించిన కార్మికులు కొందరు లోపలే ఉన్నట్టు చెబుతున్నారు.' పూర్తి సమాచారం రావాల్సి ఉందని చెప్పారు.సహాయక చర్యలు చేపట్టండి: సీఎంఅమ్రాబాద్ మండలంలోని దోమలపెంటలో ఎస్ఎల్బీసీ వద్ద చోటు చేసుకున్న ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్. ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, ఇరిగేషన్ విభాగం అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు అందించాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇరిగేషన్ సలహాదారు ఆదిత్య నాథ్ దాస్, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక హెలీకాప్టర్ లో ప్రమాదం జరిగిన ప్రాంతానికి బయలుదేరారు.ఎన్డీఎస్ఏ స్పందించాలే:ఎమ్మెల్సీ కవితఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలి కూలీలు గాయపడటం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ హయాంలో పది కి.మీల మేర టన్నెల్ తవ్వారు. ఏ ఒక్క రోజూ ఇలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు రోజుల కిందటే పనులు మొదలుపెట్టిందన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులెవరని ప్రశ్నించారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఈ ప్రమాదంపై స్పందించాలని అన్నారు. ఇంకా 9 కి.మీ.లకు పైగా టన్నెల్ తవ్వాల్సి ఉందన్నారు. భవిష్యత్లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# కరాటే బలోపేతానికి కృషి చేస్తా

మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సంతోష్ కుమార్

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:



జిల్లా కేంద్రంలో జనగామ జిల్లా కరాటే,కుంగ్ ఫు,టైక్వాండో కు సంబంధించిన సీనియర్ మాస్టర్లు ఏర్పాటు చేసిన సమావేశంలో మాస్టర్లు ఎండి సలీం పాషా,పెసరు సారయ్యల ఆధ్వర్యంలో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ను జిల్లా అధ్యక్షులుగా,టైక్వాండో అకాడమీకి చెందిన ఎండి అబ్బాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమిక్ చెందిన ప్రణయ్ ను కోశాధికారిగా ఎన్నుకున్నారు.అలాగే న్యూ స్టార్ చైనీస్ కుంఫు అకాడమీకి చెందిన ఎండి సలీం పాషా జిల్లా ఆస్మో చైర్మన్ గా,గౌరవ సలహాదారులు గా షావలిన్ డ్రంకెన్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ పెసరు సారయ్య ఎన్నిక కాగా కుంగ్ ఫూ డో అకాడమీకి చెందిన వంగ శ్రీనివాస్, రెడ్ స్టార్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన బి బాలు కుమార్,జేకేఎస్ అకాడమీకి చెందిన బెజరమైన శ్రీనివాస్ లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సంధర్భంగా ఓరుగంటి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ విద్యలలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలికితీసి కరాటే బలోపేతానికి కృషి చేస్తానని,కరాటే మాస్టర్ల సమస్యలపై పోరాడుతానని,తనమీద నమ్మకంతో ఇచ్చిన భాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని మాస్టర్లందరికీ కృతజతలు తెలియజేశారు.

# బీసీ ఉపాధ్యాయులంతా ఏకమై పూల రవిందర్ ను ఎమ్మెల్సీ గా గెలిపించాలి

రిటైర్డ్ ఐఎఎస్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిరంజీవులు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 22) సూర్యాపేట:




ఎన్నో ఏళ్ళుగా బీసీలు అగ్ర వర్ణాల జెండాలు అజెండాలు మోసేవారుగా ఉన్నారని బీసీల ఓటు బీసీలకు వేసి గెలిపించడం వల్ల అదిబీసీల అభివృద్ధికి తోడ్పడుతుందని రిటైర్డ్ ఐఎఎస్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర అద్యక్షులు టి.చిరంజీవులు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం స్థానిక జీవివి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించేందుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఏర్పడిందన్నారు. తమ ఫోరం ఆధ్వర్యంలో సమాజంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ బీసీలను చైతన్యం చేయడం జరుగుతదన్నారు. అలాగే కుల గణన కోసం పోరాడడంతో పాటు బీసీ జనాభాను తగ్గించడంతో రీ సర్వే కోసం పోరాడి విజయం సాధించామన్నారు. రిజర్వేషన్లు లేక బీసీలు అన్ని రంగాల్లో నష్టపోతున్నారని బీసీలకు కేటాయించే బడ్జెట్ చాయ్ కోసం కేటియించే బిల్లు కంటే తక్కువ అన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టాలని బీసీల గెలుపు రాష్ట్రాన్ని మలుపు తిప్పుతుందన్నారు. బీసీలుగా ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారని పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయడంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లను కూడా బీసీ అభ్యర్థులకే వేయాలని ఉపాధ్యాయులను కోరారు. మేధావులైన ఉపాధ్యాయులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలను నిరంతరం ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతూ గతంలో ఎమ్మెల్సీగా పనిచేసే ప్రభుత్వముతో పోరాడి ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి సాధించడంతోపాటు అనేక రకాల సమస్యలను పరిష్కరించిన పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ధశరథరామారావు, గాలి మురళి, భూతం యాకమల్లు, మట్టపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా అంగన్వాడీల నిర్వహణ

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు






అంగన్వాడి సూపర్వైజర్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అధ్వానంగా తయారైందనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం అందించడంతోపాటు ఆటపాటలతో బోధన చేయవలసి ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో ఆట వస్తువులు మూలనపడేసి కేంద్రాల నిర్వహణ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి క్షేత్రస్థాయి సిబ్బంది అంగన్వాడీలను పర్యవేక్షించకపోవడంతో అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించక ఇస్తానుసారంగా కేంద్రాలను తీస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ప్రభుత్వాలు లక్షల రూపాయలు వెచ్చించి పోషకాహారాన్ని అందిస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో బాలింతలకు గర్భిణులకు పిల్లలకు అందని ద్రాక్ష అవుతుందని వాదనలు ఉన్నాయి అంగన్వాడీ సూపర్వైజర్ పర్యవేక్షణ లేక కొన్ని కేంద్రాల్లో ఆయాలే పిల్లలకు సరుకులు అందిస్తున్నారని కార్యకర్తలు సమయానికి రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు కొన్ని కేంద్రాల్లో పోషకాహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి అన్ని కేంద్రాల్లో మెన్ పాటించి పౌష్టికాహారం అందించవలసి ఉన్నా ఇష్టానుసారంగా పోషకాహారం అందిస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కేంద్రాల్లో నాణ్యతలేని పప్పులు చిన్న గుడ్లు ను అందిస్తున్నారని బాలింతలు గర్భిణులు ఆరోపిస్తున్నారు కార్యకర్తలు సమయపాలన కొన్ని కేంద్రాలు 10 గంటల తర్వాత కూడా తెరవడం లేదు తాళాలు వేసి ఉండడంతో అంగన్వాడీ సూపర్వైజర్ పర్యవేక్షణ ఎలా ఉందో పై అధికారులు విచారణ చేయవలసి ఉంది జిల్లా కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి పోషకారాన్ని అందించాలని సూపర్వైజర్లు ప్రతిరోజు కేంద్రాలను తనిఖీ చేసి పౌష్టికాహారం అందుతుందా లేదా చూడాలని ఆదేశాలు జారీ చేసిన ఎలిగేడు మండలంలో ఎక్కడ సూపర్వైజర్ పర్యవేక్షణ అమలు కావడంలేదని వాదనలు అనిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ చేసి గర్భిణీ బాలింతలకు పిల్లలకు పోషకహారం అందేలా చూడాలని మండల ప్రజలు కోరుచున్నారు.ఈ విషయమై మండల అంగన్వాడి సూపర్వైజర్ వివరణ కోరగా సమయపాలన పాటించని అంగన్వాడి టీచర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కుంభమేళాలో పాల్గొన్న దానగల్లు యాదగిరి


ప్రజా గొంతుక 22 ఫిబ్రవరి2025



మహా కుంభమేళం సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాన గళ్ళ యాదగిరి ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి మహా కుంభమేళంలో పాల్గొనడం జరిగినది. ఈరోజు మహా కుంభమేళంలో భాగంగా కాశీలోని విశ్వనాథుని దర్శించుకున్నారు. యాదగిరి తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దర్శన్, కొండ శ్రీనివాస్, కాటంపల్లి సత్యం రెడ్డి ,నాగభూషణం, మల్లేపాక శంకర్, కళ్యాణ్, సీనియర్ జర్నలిస్ట్ మరాఠీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# పొట్ట వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక ఫిబ్రవరి 22 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామం లో పొట్టా ప్రసాద్ – సావిత్రి దంపతుల కూతురు పొట్టా దివ్య.వివాహ వేడుకలకు హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం మరియు మాజీ రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరరావు.ఈ కార్యక్రమం లో సోయం ఎర్రయ్య,సోయం సత్యనారాయణ,వగ్గేల చంద్రశేఖర్,బుద్దుల కృష్ణ,సోయా నరసింహ రావు.బిఆర్ఎస్ యువజన నాయకులు లాలూ,కుంజా భరత్ కుమార్,సోయం తిరుపతిరావు,పొట్టా మహేష్,మరియు అశ్వారావుపేట నియోజకవర్గ నాయకుడు వాడే వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:22



తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలోపోస్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం డా.చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు... రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి జానకి రెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల కార్యక్రమం ఈ రోజు నాంపల్లి పోస్టు ఆఫీస్ ఆవరణలో జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంబాబు ముదిరాజ్, జిహెచ్ఎంసిఅధ్యక్షుడు గుండు దయానంద్, ఉపాధ్యక్షులు ఆర్కె భూపాల్, జగన్ యాదవ్, జంపాల లక్ష్మణ్ ముదిరాజ్, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి నరసింహాచారి, టేకుమట్ల శ్రీధర్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీమతి జానకి రెడ్డి మాట్లాడుతూ .. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రకటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



జైపూర్ మండలం వేలాల జాతర మహాశివరాత్రి పురస్కరించుకొని ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే జాతర ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., పోలీస్ అధికారులతో గుట్టపైన టెంపుల్, తదితర ప్రాంతాలను పరిశీలించినారుఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని, ట్రాఫిక్ సమస్య రాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 22 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గులమోహర్ పార్క్ కాలనీ, నేతాజీ నగర్, గోపన్ పల్లి విలేజ్ సిపిఆర్ బెల్లా విస్టా నుండి నల్లగండ్ల ప్రధాన రహదారి వరకు రూ. 83 లక్షల 80 వేల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకుశక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 22 (ప్రజాగొంతుక):



మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ. 48.50 లక్షల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సాంబశివరావు, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, పూర్ణ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం

ప్రజా గొంతుక న్యూస్ /చోటుప్పల్



రాష్ట్రంలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు అయింది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల లో బాడ్ ఫ్లూ వ్యాధి నిర్ధారణ అయినట్లు జిల్లా పశు వైద్యాధికారి జానయ్య తెలిపారు ఇటీవల స్థానిక కోళ్ల ఫారంలో కొన్ని కోళ్లు మృతి చెందాయని వాటి నమూనాలు ల్యాబ్ కు పంపగా వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపారు. దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇది మొదటి కేసు అని తెలియజేశారు.

# సవాల్ ను స్వీకరిస్తున్నా.. చర్చకు రెడీ




ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల్లో మూడు స్థానాలు గెలుస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సవాల్ స్వీకరిస్తున్నట్టు తెలిపారు.హామీల అమలుకు ప్రణాళిక, కార్యచరణ ప్రకటిస్తే చర్చకు సిద్ధం అన్నారు. ఏ ఒక్క హామీకి కనీసం కార్యచరణ కూడా లేదు. చర్చకు రమ్మనడం హాస్యాస్పదం. దేనికి చర్చకు రావాలి సీఎం రేవంత్ స్పష్టం చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి.. బీజేపీని ఆదరించాలి.బీఆర్ఎస్ పాలనలో శాసన మండలి ప్రాధాన్యత తగ్గింది. ఎన్నికల్లో పసుపు బోర్డు ప్రభావం ఉంటుంది. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదు. రిజర్వేషన్ లను స్వాగతిస్తాం.



# ముఖ్యమంత్రి రేవంత్, రెడ్డిని కలిసిన.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,నీలి.శ్రీనివాసులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాలో,నూతనంగాఏర్పడిన,ఎర్రవల్లిమండలంలోపాఠకులకోసంనూతనగ్రంథాలయభవన,నిర్మాణాలుమరియునూతనమండలంలోగ్రంథాలయాలఏర్పాటుగురించి ,గ్రంథాలయంలోకొత్తపోస్ట్,లగురించి,ఏఐసీసీకార్యదర్శి, అలంపూర్ మాజీశాసనసభ్యులు, చత్తీస్గడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్ ఎం సంపత్,కుమార్ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్,రెడ్డికిమరియుఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకివినతిపత్రంఅందజేసిన, జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,నీలి.శ్రీనివాసులు. పై,విషయంపైముఖ్యమంత్రి,డిప్యూటీముఖ్యమంత్రివర్యులు,సానుకూలంగాస్పందించారని నీలిశ్రీనివాసులుమీడియాకు తెలియజేశారు.

# మార్చి 29 వరకు ప్రతి శనివారం ఆస్తి పన్ను పరిష్కారం : చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 22 (ప్రజాగొంతుక):

ఆస్తిపన్ను సమస్యల పరిష్కారం కోసం "ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం" కార్యక్రమాన్ని 22 నుంచి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్షా అభ్యర్థనలు, ఆస్తిపన్ను అంచనాల్లో సవరణలు, బిల్ కలెక్టర్ల ద్వారా చెల్లింపుల నమోదు, ఆన్లైన్ బకాయిలు సరి చేయడం, కోర్టు కేసుల పరిష్కారం, ఐజిఆర్ఎస్ సమస్యలు స్వయం మూల్యాంకనం (సెల్ఫ్ అసెస్మెంట్) సంబంధిత విషయాలు, ఇతర పన్ను సంబంధిత సమస్యలు తదితర అంశాలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమం ఫిబ్రవరి 22న, మార్చి 01, 8, 15, 22, 29 తేదీలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో నిర్వహిస్తున్నామని, ఆస్తిపన్నుకు సంబంధించిన ఏవైనా సమస్యలున్న వారు చందానగర్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో పైన పేర్కొన్న తేదీలలో నిర్వహించు ప్రాపర్టీ టాక్స్ పరిష్కారం కార్యక్రమంలో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని ప్రజలు తమకు సంభందించిన ఆస్తి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ ల బకాయిలు చెల్లించి హైదరాబాద్ నగర అభివృద్ధికి తోడ్పడాలని డీసీ కోరారు.




# సమగ్ర కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని విజ్ఞప్తి

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ బాలలక్ష్మి
ప్రజాగొంతుక న్యూస్, ఫిబ్రవరి 22, కీసర ప్రతినిధి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ, కులగణన సర్వేలో మిగిలి పోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని ఈ రోజు నాగారం మున్సిపాలిటీలో ఎన్యూమరెటర్స్ తో నిర్వహించిన సమావేశంలో బిసి కమిషన్ మెంబర్ బాలాలక్ష్మి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదట తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందని ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బిసి కమిషన్ తరపున కూడా వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలియచేసారు. సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధి లోని వెంకటరెడ్డి నగర్ కాలనీ లో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుండి సర్వే వివరాలు తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, మేడ్చల్ డిబిసిడబ్ల్యూ , మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నామ్రాజు సురేష్ ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.





# పార్టీకి నష్టం చేసేలా చేస్తే ఊరుకునేది లేదు



**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (ఫిబ్రవరి 22)**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోరాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్ వి కే కే ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు పాత కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపెల్లి రవీందర్, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల ఊబిలోకి దేశాన్ని నేడుతున్న బీజేపీ ప్రభుత్వం

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలి

బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టాలి

ప్రజా గొంతుక ఫిబ్రవరి 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



భారత ఆర్థిక వ్యవస్థను అప్పుల ఊబిలోకి నరేంద్ర మోడీ ప్రభుత్వం నెట్టే వేయబడుతుందని,తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 2 న పార్లమెంట్లో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకంగా శనివారం మండల పరిధిలోని మాదారం గ్రామంలోని సిఐటియు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం,తెలంగాణ రైతు సంఘం,ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత కాంగ్రెస్ ప్రభుత్వం 54 లక్షల కోట్లు రూపాయలు,బిజెపి ప్రభుత్వం 239 లక్షల కోట్ల రూపాయలు మొత్తం 11లక్షల 185 కోట్ల మొత్తం అప్పుకి ప్రతి సంవత్సరానికి 12 లక్షల 46.368లక్షల కోట్ల రూపాయల పన్ను చెల్లిస్తుందని దేశ ప్రజల సంపదను దారాదత్తం చేస్తుందని ఆరోపించారు.బడ్జెట్ లో కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన బడ్జెట్ రూపొందించిందని ప్రజలు కష్టజీవులు కార్మికులు బడ్జెట్ లో మొండి చేయి చూపిందని అన్నారు.ఆర్ఎస్ఎస్ కార్పొరేట్ శక్తుల మధ్యలో రూపొందించిన బడ్జెట్ అని విమర్శించారు.కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తుంటే కార్మికుల కష్టాన్ని కార్పొరేట్ సంస్థలకు విస్మరిస్తుందని అన్నారు. వ్యవసాయానికి రంగానికి కనీస మద్దతు ధర కల్పించాలని,రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులకు బడ్జెట్లో కోత పెట్టిందని పెట్టుబడిదారులకు అనుకూలంగా బడ్జెట్ లో నిధులు కేటాయించారని ఆరోపించారు.దేశంలో పేదవాడు పేదవాడిగా నే మిగిలిపోతున్నాడని కోటేశ్వరుడు శతకోటేశ్వరుడు అవుతున్నాడని ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు భవిష్యత్తు ఉద్యమాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు.విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో తోక చూపించిందని అన్నారు. విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రజలకు కేంద్ర బడ్జెట్లో కేటాయించిన నిధులను ప్రతి పైసా ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు,రైతు సంఘం మండల కార్యదర్శి పూకంటి రవికుమార్,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజ,గోపగాని లక్ష్మీ నరసయ్య, శ్రీరాములు,ప్రసాద్,జగ్గు,గద్దం వెంకటేశ్వర్లు,బుగ్గ వెంకట నర్సమ్మ, భూక్యా సామిని,ఓరుగంటి శ్రీను,కోంద్రు నాగరాజు,అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# ట్రేడ్ లైసెన్స్ కోసం వ్యాపారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : డీసీ పి.మోహన్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 22 (ప్రజాగొంతుక):

వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్ ల కోసం ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని చందానగర్ సర్కిల్ -21 డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం డీసీ పి. మోహన్ రెడ్డి అధ్యక్షతన ట్రేడ్ లైసెన్స్ విభాగం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... వ్యాపారులందరూ వెంటనే ప్రొవిజనల్ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ పొందడం కోసం ఆన్‌లైన్ చెల్లింపు చేయడం ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే అవకాశాన్ని పొందాలని జిహెచ్ఎంసీ వెబ్సైట్ %షషష.న్రష్ట్రఎ౧.న్రశీజ.ఱఅ%/ మీ-సేవా కేంద్రాలు ద్వారా పునరుద్ధరించుకోవాలని, ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ పొందని వ్యాపారులు తాజాగా ట్రేడ్ లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అలా చేయడంలో విఫలమైతే షెడ్యూల్ ప్రకారం జరిమానాలు విధించబడతాయి. మరింత సమాచారం కోసం జిహెచ్ఎంసీ వెబ్‌సైట్ %షషష.న్రష్ట్రఎ౧.న్రశీజ.ఱఅ% నుండి పొందవచ్చునని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ట్రేడ్ లైసెన్స్ డిసెంబర్ 31, 2024తో ముగిసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో కొత్తగా జనవరి 31, 2025లోపు ఆయా వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోలేని వారు అదనపు రుసుము చెల్లించి రెన్యూవల్ చేసుకోవాల్సిందని సూచించారు. చెల్లింపు తర్వాత ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుందని అన్నారు. ఇది జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు చెల్లుబాటు అవుతుందని తెలిపారు.రహదారి కొలతల ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు నిర్ణయించబడతాయి: 20 అడుగుల సింగిల్ లేన్‌లకు చదరపు అడుగులకు 3రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, డబుల్ లేన్‌లకు చదరపు అడుగులకు 4రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, 30 అడుగుల రోడ్లకు చదరపు అడుగులకు 4 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్ మరియు 30 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న రోడ్లకు చదరపు అడుగులకు 6 రూపాయలు పర్ స్క్వేర్ ఫీట్, అదనంగాపచ్చదనం ఛార్జీలు తప్పనిసరి అని తెలిపారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని అన్ని హొటళ్లపై తనిఖీలు నిర్వహించి ఆహార కల్తీని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, హొటల్లు మరియు తినుబండారాలను క్రమం తప్పకుండ తనిఖీలు నిర్వహించాలని మరియు అన్ని వ్యాపార సముదయాల ట్రేడ్ లైసెన్స్ లను తనిఖీ చేయాలనీ డిప్యూటీ కమీషనర్ గారు లైసెన్స్ ఆఫీసర్ మరియు అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డా. కె. ఎస్. రవి, కృష్ణ, అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీసర్, నరేందర్ ,సీనియర్ అసిస్టెంట్ ఎస్ ఆర్ పి లు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుక.

## పుస్తే మెట్టెలు అందజేసిన తోకల మురళీకృష్ణ

(ప్రజాగొంతుక): /రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో నివసిస్తున్న ఆలేటి జంగయ్య, యాదమ్మ దంపతుల కుమార్తె లలిత వివాహం సందర్భంగా, ఆమెకు పుస్తె మెట్టెలను అందించి మానవత్వాన్ని చాటుకున్న వార్డు మాజీ కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, ఆమె కుమారుడు తోకల మురళీకృష్ణకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి అండగా నిలిచి, తమ కూతురు పెళ్లికి సహాయంగా ముందుకు వచ్చిన మురళీకృష్ణపై ఆలేటి జంగయ్య, యాదమ్మ దంపతులు ప్రశంసల వర్షం కురిపించారు. "మా కూతురి వివాహానికి అవసరమైన పుస్తె మెట్టెలను అందించి, మురళీకృష్ణ అండగా నిలిచారు. ఈ సహాయం మా కుటుంబానికి మరువలేని ఋణంగా మిగిలిపోతుంది" అని వారు ఉద్వేగంతో తెలిపారు.

ఈ సందర్భంగా తోకల మురళీకృష్ణ మాట్లాడుతూ, "పేద కుటుంబాలకు సహాయం చేయడం నా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాను. లలిత వివాహానికి మేము చేసిన చిన్న సహాయం, వారి జీవితంలో చిరస్మరణీయ క్షణంగా మారిందని తెలుసుకోవడం నాకు ఎంతో సంతృప్తిని కలిగించింది" అన్నారు.

మురళీకృష్ణ కుటుంబం చేపడుతున్న సామాజిక సేవలను ప్రశంసిస్తూ స్థానికులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ సహాయంతో మురళీకృష్ణ తన సేవా హృదయాన్ని చాటుకున్నారని, యువత ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు.